ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 06-01-2026 సంపుటి : 1 సంచిక :200 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-


## ఉత్తరాంధ్ర దశ - దిశ

# మారబోతోంది

● భోగాపురం తొలి విమాన రాకపై సీఎం చంద్రబాబు ● ఈ ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుంది ● అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు ● సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసిన సిఎం ● జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందన్న లోకేష్

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ప్రయోగాత్మక ల్యాం డింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసుకున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరిన విమానం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షతంగా ల్యాండ్ కావడం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం తొలి వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతమైన సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. రాష్ట్ర విమానయాన రంగంలో నేడు ఒక కొత్త మైలురాయి అని, ఇది ప్రాంతీయ అనుసంధానతను బలోపేతం చేయడమే కాకుండా, ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





# ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు

● భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్ ● ఢిల్లీ నుంచి భోగాపురం వచ్చిన ఎయిరిండియా వ్యాలిడేషన్ ఫ్లైట్ ● విమానంలో వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ● జూన్‌లో విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపిన జీఎంఆర్

తొలి విమానం రన్‌వేపైకి రయ్‌మంటూ వచ్చింది. ఇది అడుగుపెట్టిన ఆరు నెలల్లో ప్రయాణికుల కోసం లోహ విహంగాలు రెక్కలు కట్టుకుని వాలనున్నాయి. కూటమి ప్రభుత్వ కృషితో నిర్దేశిత గడువుకన్నా ముందే భోగాపురం నుంచి విమానయానం అందుబాటులోకి రానుంది. నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది.



## వెనెజువెలా అయిపోయింది నెక్ట్స్ మీరే

● కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్! ● మెక్సికో, క్యూబాలపై కూడా బెదిరింపులకు దిగుతున్న అమెరికా ● అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోన్న ట్రంప్ గవర్నమెంట్



## ఫిబ్రవరి 3 వరకు స్టార్‌లింక్ ఉచిత ఇంటర్నెట్

● వెనెజువెలా ప్రజలకు మద్దతు ప్రకటించిన మస్క్ ● మదురో చేతికి బేడీల వీడియో వైరల్

పాలనాపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వెనెజువెలా ప్రజలకు అపర కుబేరుడు ఎలాన్ మస్క్ నైతిక మద్దతును ప్రకటించారు.




## దివ్యాంగుల సంక్షేమానికి

# కూటమి అంకితం

● ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలో భర్తీ ● దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ● దివ్యాంగ విద్యార్థులకు లాప్ ట్యాప్‌లు పంపిణీ చేసిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.



## ఉద్యోగుల హక్కుల పరిరక్షణే

# మా ప్రభుత్వ ధ్యేయం

● ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు ● దేశానికి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ● రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

కూటమి ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు.



## రెండు రోజుల్లో పూర్తిస్థాయి

# నివేదిక ఇవ్వండి

అగ్ని ప్రమాద ఘటనపై హోం మంత్రి అనిత



రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన పై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక అందజేయాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హోం మంత్రి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించారు. హోం మంత్రి అనిత ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే



రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు.

## సంక్రాంతికి ట్రావెల్స్ టికెట్

# దోపిడీ షురూ

● ఊరెళ్లాలంటే కేవలం ప్రయాణానికే రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు ఖర్చు ● పండుగ పూట సామాన్యుడిపై టికెట్ ధరలు పెను భారం ● జేబుకు భారీ కన్నం.. ఊరెళ్లాలంటే ఇక గుండె గుభేల్ ● హైదరాబాద్ - విజయవాడ టికెట్ రేట్ల ఒక్కసారిగా పెంపు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు దొరకని విషయం తెలుసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఒక్క సారిగా అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. సంక్రాంతి తెలుగువారికి అతిపెద్ద పండుగ అన్నది తెలిసిందే. నగరాల్లో బతుకుదెరువు కోసం స్థిరపడిన లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యే సమయం ఇది.



## దేశంలో ట్రూ డౌన్‌తో

# చరిత్ర సృష్టించిన కూటమి

● ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడకుండా దాదాపు రూ. 4,500 కోట్లు భరిస్తున్న ప్రభుత్వం ● ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు రూ. 13 పైసలు తగ్గింపు ● డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరిస్తూ... ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఏపీఈఆర్సీకి ప్రభుత్వం లేఖ ● ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32 వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిన నాటి ప్రభుత్వం

పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు, గృహ వినియోగదారులపై నూతన సంవత్సరంలో విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు ఽ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. విద్యుత్ రంగంలో తీసుకుంటున్న సంస్కరణలలో భాగంగా.. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ప్రజలపై పడుతున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని భరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది.



## ఛత్తీస్ గఢ్‌లో భారీ

# ఎన్ కౌంటర్



### 12 మంది మావోలు మృతి

ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో..12 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టులు ఎదురుపడ్డి కాల్పులు జరిపారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పుల్లో మరణించిన వారిలో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు.

# శ్రీకాళహస్తి దేవస్థానంలో అవినీతి ఉ సంక్రాంతి తర్వాత పేర్లు వెల్లడి చేస్తా: చింతామోహన్ హెచ్చరిక

శ్రీకాళహస్తి, జనవరి 5, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చింతామోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి మండలంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయాల్సిన బెల్ పరిశ్రమ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.అలాగే దుర్గరాజు పట్నం ఓడరేవుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి రాయలసీమ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు



వస్తున్న మైక్రోసాఫ్ట్ సంస్థను రాయలసీమలోని ఏదైనా ఒక నియోజకవర్గంలో ఏర్పాటు చేసి నిరుద్యోగుల కన్నీళ్లు తుడిచే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరిందని ఆరోపించిన చింతామోహన్, ప్రత్యేకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. సామాన్య ప్రజలు ఏ పని కోసం కార్యాలయాలకు వెళ్లినా రెవెన్యూ అధికారులు డబ్బులు ఆశిస్తున్నారని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని, అవినీతిపరులపై త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుళ్లనున్నట్లు తెలిపారు.అదేవిధంగా శ్రీకాళహస్తి దేవస్థానంలో కూడా అవినీతితో కూడిన పాలన కొనసాగుతోందని, కొంతమంది శ్రీకాళహస్తీశ్వరుని సొమ్మును స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారు ఈ విధానాన్ని మానుకోకపోతే సంక్రాంతి అనంతరం మరోసారి విలేకరుల సమావేశం నిర్వహించి, దేవస్థాన నిధులు దుర్వినియోగం చేస్తున్న వారి పేర్లను బహిర్గతం చేస్తానని చింతామోహన్ హెచ్చరించారు

# పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో గురజాల డిఎస్పి జగదీష్ మీడియా సమావేశం ఏర్పాటు

**- గంజాయి ముఠాను అదుపులోనికి తీసుకున్నట్లు వెల్లడించిన డిఎస్పీ**

నరసరావుపేట జనవరి 5 గాయత్రి వార్తలు:

పిడుగురాళ్ల పట్టణంలో గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 5 గురు పురుషులు ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలియజేస్తూ, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా గంజాయి అమ్ముతున్న ముఠా నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి 5, కిలోల 400 గ్రాములు



గంజాయ్ ఇవ్వటానికి వినియోగిస్తున్న స్కూటీని 7, మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.ఈ ముఠాలో 6 గురు పిడుగురాళ్ల చెందినవారుగా , ఒకతను రాజుపాలెం మండలం కొండముడు గ్రామానికి చెందినవాడు గా గుర్తించారు.పరారీలో ఉన్న ముద్దాయి లు పిడుగురాళ్ల దాచపల్లికి చెందినవారు గుర్తించమన్నారు.పరారీలో ఉన్న ఇద్దరు అబ్బాయిలు కూడా విశాఖపట్నం ఒరిస్సాలో గంజాయిని ఒక కేజీ 5000 రూపాయలు కొనుక్కునే దానిపైన పట్టుబడిన వాళ్లకు మీరు 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న ప్యాట్ కవర్లలో పెట్టి ఒక్కొక్కటి 10 గ్రాముల చొప్పున 300 రూపాయల అమ్ముతున్నారని అన్నారు.నిందితులలో పూర్వ నేరచరిత్ర కలిగిఉన్నారని కొందరిపై ఇప్పటికే గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. వినియోగదారులపై సమగ్రత కొనసాగుతుందని అవసరమైతే అదనపు కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పిడుగురాళ్ల సిఐ వెంకటరావు, ఎస్సై నాగరాజు నుడిఎస్పి జగదీష్ అభినందించారు.ఈ సమావేశంలో సిఐ వెంకటరావు ఎస్ఐ నాగరాజు ఎస్సై మోహన్ పోలీసుబ్బంది పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి నారాయణ పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, జనవరి 5: రిపోర్టర్ : మునిరత్నం

కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాసా ప్రాజెక్ట్‌కు గతంలో శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులకు నారాయణ పాఠశాల ఇూ+వీ శ్రీనివాసులు మరియు స్థానిక పీఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లోకేష్ రెడ్డి నాసా కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ, భవిష్యత్తులో అంతరిక్షంలో నివసించే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన పరిస్థితులపై విద్యార్థులు ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా డాక్టర్ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ, శాస్త్రసాంకేతిక రంగంలో థమస్ ఎడిసన్ చేసిన సేవలను గుర్తు చేస్తూ, నిరంతర పరిశోధనతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యమవుతాయని



విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఐ కిరణ్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, డీన్ కేదర్, నాసా ఇన్‌చార్జ్ పావని, రాజేశ్వరి, ఏ.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని మరింత పెంపొందించిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# భూ రికార్డుల తారుమారు పై రైతుల ఫిర్యాదులు ఉ స్పందించిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి

శ్రీకాళహస్తి, జనవరి 5, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురు రైతులు తమ భూ సంబంధిత సమస్యలను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. భూ రికార్డులు తారుమారు కావడం, సర్వేల్లో జరిగిన అవకతవకలను సరిచేయాలంటూ రైతులు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాకపోవడం, మ్యూటేషన్ పూర్తైనప్పటికీ పాస్ పుస్తకాలు అందకపోవడంతో



ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. రీ సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ పక్కాగా భూ రికార్డులు రూపొందించాలని కోరారు.సమస్యలపై స్పందించిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యలను ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. జెసీ లాగిన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించారు.

# బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా కంటు సాయి..

క్రోసూరు: జనవరి 5 గాయత్రి వార్తలు:

క్రోసూరు గ్రామానికి చెందిన కంటు సాయిని బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగాఎంపికయ్యారు.పల్నాడు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య చేతుల మీదుగా నియమక పత్రం ను నర్సాపేటలోని జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని కంటు సాయి తెలిపారు.



ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన పల్నాడు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య, క్రోసూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ విధివిధానాలను అనుసరిస్తూ, కార్యాకర్తలకు అందుబాటులో ఉంటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కంటు సాయి తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు బకాయి వేతనాలు పిఎఫ్ వెంటనే చెల్లించాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట డిమాండ్.**

పల్నాడు జిల్లా నరసరావుపేట జనవరి 5 గాయత్రి వార్తలు:



సత్తనపల్లి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సర్వసభ్య సమావేశం ఈరోజు జరిగింది. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్ రావు పాల్గొని మాట్లాడుతూఆసుపత్రిలో పనిచేస్తున్న పేద పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారు. కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురయింది. ఇందుకు ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్య నిధి చట్ట ప్రకారం కార్మికులకు పీఎఫ్ చెల్లించకుండా అన్యాయం చేశారు. అన్నారు. ఈ సమావేశం లో రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్నమ్మ,భారతి. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ని ఎండీ రామకృష్ణ ని కలిసిన జిడిసిసి ఛైర్మన్

విజయవాడ: జనవరి 5 గాయత్రి వార్తలు:

పట్టణం ఎన్టీఆర్ సహకార భవన్ నందు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ని ఎండీ రామకృష్ణ ని జీడిసిసి బ్యాంకు ఛైర్మన్ మ్మన మల్లికార్జునరావు సీఈఓ ఫణి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు



భాకాంక్షలు తెలిపారు ..

# వంద అడుగుల జాతీయ జెండాను ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు

గాయత్రి వార్తలు: : సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణం తాలూకా బస్టాండ్ వద్ద 18లక్షల 40,000వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను ప్రారంభించిన విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న కూటమి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హోటలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి - సిఐ కిరణ్

నకరికల్లు: జనవరి 5 గాయత్రి వార్తలు:

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హోటళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐ కిరణ్ తెలిపారు. ఏపీ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్సుమెంట్ 2013 సెక్షన్ 3 ప్రకారం సీసీ కెమెరాలు హోటల్లో ఏర్పాటు చేయాలని యాజమాన్లకు నోటీసులు అందించారు. ఏర్పాటు చేయకుంటే కటక్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ్చర్యపరుస్తున్న కోలీవుడ్ హీరో స్పీడు



ఇప్పుడు మరో కోలీవుడ్ నటుడు సొంత నిర్మాణ సంస్థను స్థాపించడంతో పాటూ డైరెక్టర్ గా కూడా మారనున్నట్టు తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. చిత్ర పరిశ్రమలో ఎవరెప్పుడు ఎలా మారిపోతారో ఎవరూ చెప్పలేం. అప్పటివరకు హీరోలుగా ఉన్న వాళ్లు సడెన్ గా డైరెక్టర్లుగా, నిర్మాతలుగా మారి సినిమాలను తీస్తుంటారు. ఇప్పటికే పలువురు హీరోలు నిర్మాతలుగా, డైరెక్టర్లుగా మారి తమ సత్తా చాటుకుంటే ఇప్పుడు మరో కోలీవుడ్ నటుడు సొంత నిర్మాణ సంస్థను స్థాపించడంతో పాటూ డైరెక్టర్ గా కూడా మారనున్నట్టు తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. రవి మోహన్ స్టూడియోస్ పేరిట బ్యానర్ అతను మరెవరో కాదు, టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు రవి మోహన్. అందరికీ జయం రవిగా ఆయన పరిచయం. రీసెంట్ గా ఆయన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఇటీవలే సొంత నిర్మాణ సంస్థ అయిన రవి మోహన్ స్టూడియోస్ ను ఆవిష్కరిస్తూ ఓ ఈవెంట్ నిర్వహించగా ఆ ఈవెంట్ కు కార్తీ, శివ కార్తికేయన్, శ్రద్ధా శ్రీనాథ్, శివ రాజ్‌కుమార్ హాజరయ్యారు. మొదటి సినిమాగా బ్రో కోడ్ ఆ ఈవెంట్ లో తన బ్యానర్ లో మొదటిగా వస్తోన్న సినిమాకు బ్రో కోడ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్టు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ సినిమాలో రవి మోహన్, ఎస్‌జె సూర్య నటించనుండగా బ్రో కోడ్ సినిమాకు కార్తీక్ యోగి దర్శకత్వం వహించనున్నారు. దీంతో పాటూ రవి మోహన్ తాను డైరెక్టర్ గా అరంగేట్రం చేయాలని ఆ సినిమాను కూడా సొంత బ్యానర్‌లోనే ప్లాన్ చేస్తున్నారు. మెగా ఫోన్ పట్టనున్న రవిమోహన్ రవి మోహన్ దర్శకత్వం వహించనున్న సినిమాలో యోగి బాబు ప్రధాన పాత్రలో నటించనుండగా యాన్ ఆర్డినరీ మ్యానే అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. నటుడిగా ఎన్నో సినిమాలు చేసిన రవి మోహన్ కు డైరెక్టర్ గా ఇదే మొదటి సినిమా. కొత్త బ్యానర్ ను స్టార్ట్ చేయడమే కాకుండా అందులో అల్రెడీ రెండు ప్రాజెక్టులు అనౌన్స్ చేయడంతో రవి మోహన్ స్పీడు చూస్తుంటే తన బ్యానర్ లో మరిన్ని మంచి సినిమాలు నిర్మించాలని ఆయన టార్గెట్ పెట్టుకున్నట్టు అనిపిస్తోంది.

# మిరాయ్ ట్రైలర్ రెడీ.. కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్!




భారీ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు మాత్రమే కాకుండా పలు భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూపర్ హీరో సినిమాలంటే యూత్‌కు ఎప్పుడూ ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఇటీవల హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటిన తేజ సజ్జా ఇప్పుడు మరో విజువల్ వండర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అతని కొత్త సినిమా మిరాయ్ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా, టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు మాత్రమే కాకుండా పలు భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా మేకర్స్ ఒక కొత్త పోస్టర్‌తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఆ పోస్టర్‌లో మంజు మనోజ్ "బ్లాక్ స్వోర్డ్"గా, తేజ సజ్జా "మిరాయ్" శక్తిని ధరించి, ఒకరిపై ఒకరు తలపడుతున్న స్టైల్‌లో కనిపించారు. ఈ కాన్సెప్ట్ మరింత కురియాసిటీని రేపుతోంది. ఒకే స్క్రీన్‌పై ఇద్దరు పవర్ఫుల్ యాక్టర్స్, పురాతన శక్తులను ప్రతిబింబించే రెండు విభిన్న ఆయుధాలతో ఫైట్ చేయడం చూడటానికి మాస్ ఆడియన్స్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌కూ థ్రిల్లింగ్‌గా అనిపించబోతుందని ఇండస్ట్రీ టాక్. అంతే కాదు, ఆగస్ట్ 28న మిరాయ్ అధికారిక ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు యూనిట్ ప్రకటించింది. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత ఎత్తుకు చేరుతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 12న మిరై గ్రాండ్‌గా 2D, 3D ఫార్మాట్లలో వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతోంది. బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లు రాబట్టడమే కాకుండా, తెలుగు సినిమాకి మరోసారి కొత్త మార్కెట్ తెరవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి అందించిన బాణీలు ఇప్పటికే పాజిటివ్ టాక్ తెచ్చుకున్నాయి. ముఖ్యంగా ఫస్ట్ సాంగ్ నుంచే మంచి బజ్ రావడంతో మ్యూజిక్ ఆల్బమ్ పై కూడా అంచనాలు పెరిగాయి. ప్రస్తుతం విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ భారీ స్థాయిలో జరుగుతోంది. నిర్మాతలు చెబుతున్నట్టుగా "మిరాయ్" పాన్ ఇండియా మాత్రమే కాదు, పాన్ వరల్డ్ రేంజ్‌లో కూడా గుర్తింపు తెచ్చే సినిమా అవుతుందని నమ్ముతున్నారు. మరి ఈ యాక్షన్ ఫాంటసీ ఎపిక్ ఎంత మేరకు ఆడియన్స్‌ని ఎంటర్టైన్ చేస్తుందో చూడాలి.

# క్యూట్ బ్యూటీ డిఫరెంట్ ఔట్ ఫిట్ షో



రెజీనా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.సుధీర్ బాబు హీరోగా నటించిన ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. మొదటి సినిమా కమర్షియల్ బ్రేక్ ఇవ్వనప్పటికీ తెలుగులో మరిన్ని ఆఫర్లను సొంతం చేసుకుంది. తన అందంతో పాటు, నటన ప్రతిభ కారణంగా తెలుగులో అదే ఏడాదిలో రొటీన్ లవ్ స్టోరీ ఆ తర్వాత కొత్త జంట, రారా కృష్ణయ్య, పవర్, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రమణ్యం ఫర్ సేల్, సౌఖ్యం, శౌర్యం ఇలా చాలా సినిమాల్లో నటించింది. మీడియం రేంజ్ సినిమాలకు ఒకానొక సమయంలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా చేసింది. అయితే ఇండస్ట్రీలో పది కాలాల పాటు నిలిచి పోవాలి అంటే స్టార్ హీరోల సినిమాల్లో నటించాల్సి ఉంటుంది. రెజీనాకు అలాంటి ఆఫర్లు దక్కక పోవడంతో ఎప్పుడూ ఆఫర్ల కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది, దాంతో రెజీనా స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకోలేక పోయింది. మెగా హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ హీరోయిన్‌గా రెజీనా చేసిన సినిమాలు తక్కువేం కాదని చెప్పాలి. ఒకానొక సమయంలో మెగా హీరోల్లో టైర్ 2 హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్‌గా నిలిచింది. రకరకాలుగా ఆసమయంలో పుకార్లు సైతం వచ్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు రెజీనా పూర్తిగా తమిళ్, హిందీ సినిమాలకు పరిమితం అయింది. తెలుగులో ఈమె చివరగా ఉత్సవం అనే సినిమాలో కనిపించింది. ఆ సినిమా పెద్దాగా ఆడక పోవడంతో కమర్షియల్ బ్రేక్ కోసం ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. అవి మీడియం రేంజ్ చిత్రాలే అయినప్పటికీ ఖచ్చితంగా తమిళ్, హిందీ భాషల్లో ఆ సినిమాల వల్ల రెజీనా ముందు ముందు మినిమం సినిమాలను దక్కించుకుంటుంది అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రెజీనా జోరు రెజీనా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. దాదాపుగా 25 లక్షల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రెజీనా రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడం ద్వారా రెజీనా వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఈ డిఫరెంట్ ఔట్ ఫిట్‌ను ట్రై చేసి ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ రెజీనా సొంతం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఇలా అందం ఏమాత్రం తగ్గకుండా కాపాడుకుంటూ ఉంది. అందుకే ఎలాంటి ఔట్ ఫిట్ లో అయినా రెజీనా చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# బిగ్ బాస్ అగ్నిపరీక్ష.. నవదీప్ ఫైర్ అవ్వడం వెనక రీజన్ ఏంటి..?



బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కంటెస్టెంట్స్ ఎంపిక కోసం స్పెషల్ జ్యూరీ మెంబర్స్ ముగ్గురిని ఫిక్స్ చేశారు. బిగ్ బాస్ అగ్నిపరీక్ష షో మొదలైన 3 రోజుల్లోనే కావాల్సిన వాడి వేడి స్టార్ట్ అయ్యింది. బిగ్ బాస్ షో సక్సెస్ ఫెయిల్యూర్ అన్నది పక్కన పెడితే సోషల్ మీడియాలో ఈ షో గురించి మాత్రం కచ్చితంగా ఒక డిస్కషన్ అయితే జరుగుతుంది. బిగ్ బాస్ ఈసారి సీజన్ కు ముందే బిగ్ బాస్ అగ్నిపరీక్ష అంటూ ఒకటి మొదలు పెట్టారు. ఈసారి కామన్ మ్యాన్ కి బిగ్ బాస్ షో ఛాన్స్ అంటూ అప్లికేషన్స్ ఇన్వైట్ చేసి. వాళ్లలో నుంచి 45 మందిని ఫైనల్ చేసి.. ఆ 45 నుంచి 15 మెంబర్స్ ని ఫైనల్ చేశారు. ఈ క్రమంలో కొన్ని ఎంపికలు జడ్జిల నిర్ణయాన్ని తప్పుపడుతూ సోషల్ మీడియాలో ట్రోల్స్ కూడా మొదలయ్యాయి.అగ్నిపరీక్షలో కంటెస్టెంట్స్ ఎంపిక.. బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కంటెస్టెంట్స్ ఎంపిక కోసం స్పెషల్ జ్యూరీ మెంబర్స్ ముగ్గురిని ఫిక్స్ చేశారు. అందులో సీజన్ 1 నుంచి టాప్ 3గా నిలిచిన నవదీప్, సీజన్ 4 విన్న అయిన అభిజిత్, బిగ్ బాస్ ఓటీటీ నాన్ స్టాప్ సీజన్ విన్నర్ అయిన బిందు మాధవిని తీసుకున్నారు. బిగ్ బాస్ అగ్నిపరీక్ష షోకి హోస్ట్ గా శ్రీముఖి చేస్తుంది. శ్రీముఖి కూడా బిగ్ బాస్ సీజన్ 3 లో రన్నరప్ గా నిలిచింది. ఐతే రీసెంట్ ఎపిసోడ్ లో డేర్ ఆర్ డై అనే రౌండ్ లో లెవెల్ 2 లో టాప్ 15 కి వెళ్లేందుకు షకీబ్, కల్కి పోటీ పడ్డారు. ఒకరికి తెలియకుండా మరొకరికి మీకు తెలిసిన వాళ్లకి ఫోన్ చేసి కొంత అమౌంట్ మీ అకౌంట్ లోకి కొట్టించుకోండని చెప్పారు. ఐతే కల్కి అలా 90 తౌసండ్ ఆకౌంట్ లోకి వచ్చేలా చేసుకుంది. నెక్స్ట్ షకీబ్ 60 తౌసండ్ వచ్చేలా చేసుకున్నాడు. ఐతే హోస్ట్ శ్రీముఖి కల్కికి మాక్సిమం అమౌంట్ చెప్పింది.. కానీ షకీబ్ కి అంత డీటైల్డ్ గా చెప్పలేదు. నవదీప్ శ్రీముఖి తప్పుని కవర్ చేయాలని.. ఈ విషయంపై నవదీప్ మాట్లాడుతూ షకీబ్ కన్ ఫ్యూజ్ అయ్యావా.. అన్ ఫెయిర్ అనిపించిందా అంటే.. కన్ ఫ్యూజ్ అని చెప్పి వెళ్లాడు. కానీ అతనికి సపోర్ట్ గా మరో కంటెస్టెంట్ శ్రీజ మాత్రం అన్ ఫెయిర్ అన్నది.

# ముంబై టు హైదరాబాద్.. ఆ మూవీ కోసం టీమ్ ఆగయా!




టాలీవుడ్ సినిమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నెట్టింట పలు వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. టాలీవుడ్ సినిమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నెట్టింట పలు వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. మూవీల అప్డేట్లు, రిలీజ్ డేట్స్ పై రూమర్స్ సహా అనేక విషయాలపై ఊహాగానాలు చక్కర్లు కొడుతుంటాయి. దాదాపు ప్రతిసారి అవి నిజమవుతూనే ఉంటాయి. ముందు వార్తలు.. ఆ తర్వాత అవే నిజాలుగా మారడం తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. పాన్ ఇండియా హీరో నటిస్తున్న పాన్ ఇండియా ఫన్ మూవీ కోసం ముంబై నుంచి ఓ టీమ్ వస్తుందని సమాచారం. సదరు మూవీ ట్రైలర్ ను కట్ చేయడానికి హైదరాబాద్ కు నేడు చేరుకుంటుందని సినీ వర్గాలతోపాటు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఆ టీమ్ ఏ సినిమా కోసమోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే పాన్ ఇండియా ఫన్ మూవీ అన్నారు కాబట్టి.. అది రాజాసాబ్ అయ్యి ఉండొచ్చని గెస్ చేస్తున్నారు సినీ ప్రియులు, నెటిజన్లు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో స్టార్ డైరెక్టర్ మారుతి.. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా ఆ మూవీని తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ రీసెంట్ గా మళ్లీ మొదలైంది. టాలీవుడ్ కార్మికుల సమ్మె వల్ల కొన్ని రోజులపాటు బ్రేక్ పడగా.. ఇప్పుడు మళ్లీ ఊపందుకుంది. హైదరాబాద్ లో ఇప్పుడు ప్రభాస్ తో పాటు పలువురు యాక్టర్స్ పై మేకర్స్ కీలకమైన సీన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఆ తర్వాత వచ్చే నెలలో మూవీ టీమ్ కేరళ వెళ్లనుందని.. అక్కడ ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ ను చిత్రీకరించనున్నారని సినీ వర్గాల సమాచారం. మరో రెండు పాటల షూట్ కోసం విదేశాలకు వెళ్లనుండగా ఆ షెడ్యూల్ తో షూటింగ్ కు మేకర్స్ గుమ్మడికాయ కొట్టనున్నారని తెలుస్తోంది. ఏదేమైనా జెట్ స్పీడ్ లో షూటింగ్ ను పూర్తి చేస్తారని టాక్. అయితే డిసెంబర్ 5న సినిమా రిలీజ్ కానుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించినా.. సంక్రాంతికి వాయిదా పడుతుందని టాక్ వినిపిస్తోంది. నిర్మాత విశ్వప్రసాద్ కూడా పరోక్షంగా అదే తెలిపారు. దీంతో ప్రభాస్.. సంక్రాంతి రేసులో దిగుతారని అనుకుంటున్నారు. మరి ముంబై నుంచి హైదరాబాద్ వస్తున్న టీమ్.. రాజాసాబ్ కోసమా లేక వేరే మూవీ కోసమా అన్నది తెలియాల్సి ఉంది.

# ఛాన్స్ అడిగితే ఉన్న పళంగా వచ్చేయ్!



ఇండస్ట్రీలో అసిస్టెంట్ రైటర్లగా, ఘోస్ట్ రైటర్లగా అవకాశం రావాలంటే నెలల తరబడి వెంట తిరిగితే తప్ప సాధ్యం కాదు. ఇండస్ట్రీలో అసిస్టెంట్ రైటర్లగా, ఘోస్ట్ రైటర్లగా అవకాశం రావాలంటే నెలల తరబడి వెంట తిరిగితే తప్ప సాధ్యం కాదు. ఎంత ట్యాలెంట్ ఉన్నా? దాన్ని గుర్తించడానికి సీనియర్ రైటర్లు చాలా సమయం తీసుకుంటారు. తమకు అంతా అనుకూలంగా ఉంటేనే ఛాన్స్ లు కల్పిస్తుంటారు. లేదంటే తమ వద్ద ఖాళీలు లేవని తిప్పి పంపిస్తారు. కానీ సీనియర్ రైటర్ కం నటుడు పోసాని కృష్ణ మురళి తీరు మాత్రం ఈ విషయం ఎంతో భిన్నం. ఛాన్స్ అడగాలే గాని ఉన్న పళంగా అన్నీ వదిలేసి వచ్చేయ్ అని ధైర్యంగా చెబుతారని ఓ రైటర్ కం నటుడు తెలిపారు. ఇండస్ట్రీలో పోసానితో తనకెదురైనా అనుభవాన్ని పంచుకున్నారాయన. సినిమాల్లో స్థిరపడాలనే ఉద్దేశంతో పోసాని దగ్గరకు వెళ్లి మీ దగ్గరగా రైటర్ గా ఛాన్స్ ఇవ్వండని అడిగారట. అందుకు పోసాని వెంటనే ఉద్యోగానికి వెళ్లి రాజీనామా చేసి రేపు ఉదయాన్ని తన ఆఫీస్ కు వచ్చేయమని ఆర్డర్ వేసారట. అప్పటికే 6 వేల జీతంతో జీవతం సాఫీగా, సేఫ్ గా సాగిపోతున్న సమయం అది. దీంతో పోసాని ఉన్న పళంగా వచ్చేయమనడంతో ఏం చేయాలో? తెలియక అర్థం కాక నిర్ణయం తీసుకోలేక పోయానన్నారు. కానీ పోసాని లా ఎవరూ అవకాశం కల్పించలేరని..అవకాశం అడిగితే ఇంకే విషయం ఆలోచించకుండా ఛాన్స్ ఇచ్చేది పోసానిగా పేర్కొన్నారు. అప్పటికే పోసాని రైటర్ గా ఫుల్ బిజీగా ఉన్నారు. పెద్ద హీరోల సినిమాలకు పని చేస్తున్నారు. ఆయన వద్ద అప్పట్లో అవకాశం అంటే చిన్న విషయం కాదు. ఎంతో మంది ఆయన కాంపౌండ్ నంచి వచ్చి రైటర్లుగా, డైరెక్టర్లుగా ఎదిగారు. కొరటాల శివ, బోయపాటి శ్రీను కూడా పోసాని శిష్యులే అన్న సంగతి తెలిసిందే. అంతే కాదు పోసాని కొన్ని సినిమాలను స్వీయా దర్శకత్వంలో నిర్మించారు. రొటీన్ కు భిన్నమైన సినిమాలు తీయడం పోసాని ప్రత్యేకత.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.